క్లుప్తంగా

ఘనంగా ప్రసన్నాంజనేయ పూజలు



ఒంగోలు మెట్రో: పాల్గుణ మాసం పురస్కరించుకుని మంగళవారం ఒంగోలు నగరంలో ఆంజనేయ స్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మంగమూరు రోడ్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం, కొప్పోలు కార్యసిద్ధి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, మర్రి చెట్టు కాలనీ పొలిమేర అభయాంజనేయ స్వామి ఆలయం, లాయర్ పేట చిట్టి ఆంజనేయ స్వామి మందిరం, కేశవస్వామి పేటలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు జరిగాయి. అలాగే స్థానిక జిల్లా కోర్టు మాతా శిశు వైద్యశాల ఎదురు ఆంజనేయ స్వామి దేవస్థానం, సంతపేట వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఉదయం అర్చక స్వాములు సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి వివిధ రకాల పూలతో పుష్పాలంకరణ గావించారు. ఆంజనేయ స్వామికి వడమాల, తమలపాకులతో అష్టోత్తర శతనామ పూజ, సింధూరతో అష్టోత్తర శతనామాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామి వారి తీర్థప్రసాదాలను సేకరించి ఆశీస్సులు అందుకున్నారు.

ఉగాది కవి సమ్మేళనానికి ఆహ్వానం

ఒంగోలు మెట్రో: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం భారతీయ భాషా సంస్థ, ఈనెల ఐదో తేదీ శుక్రవారం ఉదయం పది గంటల నుంచి నెల్లూరు జిల్లా వెంకటాచలంలో నిర్వహించే క్రోధి నామ సంవత్సర జాతీయ ఉగాది కవి సమ్మేళనానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన పలువురు కవులకు ఆహ్వానం అందింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ఉగాది కవిత గానం చేసే కవులు కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ రాజా కంకిపాటి, డాక్టర్ నూక తోటి రవి కుమార్, మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి, నెమ్మాని సీతారామమూర్తి, నెమ్మాని హరి ప్రియా దేవి, మైనంపాటి సాయికుమార్, సూరపరాజు రాము శర్మ, మంత్రి కృష్ణ మోహన్, ఇలపావులూరి పద్మనాభుడు, పిల్లి హజరత్తయ్య, గొట్టిముక్కల నాసరయ్య, డాక్టర్ సి. నారాయణ స్వామి, పారేళ్ల హనుమంత రావు తదితరులు ఆహ్వానం అందుకున్నారు.

వైభవంగా రాజగోపురాల ప్రతిష్ఠ ఉత్సవాలు

మార్కాపురంటౌన్: ప్రసిద్ధ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో నాలుగు ప్రాకార గోపురాల కలశ స్థాపన, నూతన ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణం, శ్రీ లక్ష్మీ నరసింహ హోమం, కళశాలకు ధ్వజస్తంభానికి ధాన్యాధివాసం తదితర పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు మాఢవీధుల్లో భక్తులు ప్రదక్షిణ చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

దిగువమెట్ట చెక్‌పోస్టు వద్ద విస్తృత తనిఖీలు

గిద్దలూరు రూరల్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని దిగువమెట్ట అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద మంగళవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి.సిద్ధార్థ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నుంచి నంద్యాలకు, నంద్యాల నుంచి గిద్దలూరుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వాహన వివరాలను పూర్తిగా సేకరిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, అరిగెల వెంకటరామయ్య ఉన్నారు.

ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన



హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి



అన్నవరప్పాడులో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

● శచీదేవి, శ్రీకావ్య ఇంటింటి ప్రచారం

ఒంగోలు: ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, వారి కోడలు శ్రీకావ్య ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళవారం స్థానిక 19వ డివిజన్‌లో బాలినేని శచీదేవి, 15వ డివిజన్‌లో శ్రీకావ్యలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శచీదేవి ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలుకరిస్తూ వారికి అందిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏయే పథకాలు, ఎంత లబ్ధి చేకూరిందని ప్రశ్నించారు. రెండు అంశాల్లో మీకు ఏ ప్రభుత్వం మంచిదనిపించింది అంటూ సమాధానం రాబట్టారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రతి గడపలో సంతోషం నెలకొందన్నారు. 60 ఏళ్లు దాటిన అవ్వాతాతలు, మంచంలోని ఉండిపోయిన వృద్ధులు, మానసిక సమస్యలతో బాధపడేవారు, దివ్యాంగులు, శారీరక సమస్యలతో పెన్షన్ పొందేవారు ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షలమందికిపైగా పెన్షనర్లున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి కులం, మతం సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. కానీ నేడు తమ ఇంటింటి ప్రచారంలో ఓ విషయం గమనించామన్నారు. రేపు పెన్షన్ ఇస్తారంట, సచివాలయానికి ఎన్నింటికి వెళ్లాలో, తిరిగి ఇంటికి ఎప్పుడు చేరుకోవాలో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తుంటే మాకు బాధేస్తోందన్నారు. అందుకే మరో రెండు నెలలు ఓపికపడితే మంచిరోజులు వస్తాయని వారికి చెబుతూ ధైర్యంగా ఉండాలని చెబుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి తన అభిమానాన్ని చాటుకునేందుకు పంటితో నిండు బిందె ఎత్తి వారు పోశారు. 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర సురేష్ బాబు (చిన్నారి) మాట్లాడుతూ తమ డివిజన్‌లో ఇప్పటివరకు రూ. 11కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డివిజన్ అధ్యక్షుడు రాజేష్, ఇన్‌చార్జి నరాల రమణారెడ్డి, రవిచంద్రకుమార్, నరేష్, గణేష్, పవన్, అనీల్, కోటి, చలపతి, జిలాని బాషా, మీరా మొహమ్మదీన్, సుజాత, పద్మ, శశికళ, బాల, సరస్ తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో..

స్థానిక 15వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ ప్రచారం జోరుగా సాగింది. పెద్ద ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొంటున్నారు. అక్కా ఒక్కసారి మా బిడ్డను ఎత్తుకో అంటూ పిల్లలను చేతిలో పెడుతుంటే ఆమె ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. మరో వైపు పథకాల గురించి ప్రజలతో మాట్లాడుతూ అవ్వా ఎలా ఉన్నావు, పెన్షన్ వస్తుందా, తాతయ్య కనిపించరే అంటూ పలకరిస్తుంటే నూరేళ్లు చల్లగా ఉండమ్మా అంటూ దీవిస్తున్న వృద్ధులు కనిపించడం గమనార్హం. టీడీపీకి ఓటు వేయకుంటే మీకు పెన్షన్ రాకుండా చేస్తామంటూ ఇప్పటికే బెదిరింపులు వస్తున్నాయని, అయినా కృష్ణా..రామా అనుకుంటూ మూలన కూర్చొనే మాకు రాజకీయాలతో పనేంటమ్మా అన్నారు. ఆప్యాయంగా పిలిచి డబ్బులు చేతిలో పెట్టే వలంటీర్లపై వారికి అక్కసు ఎందుకు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ అధ్యక్షుడు ఆనం శ్రీనివాసరెడ్డి, చైతన్య, ఆత్మకూరు శేషమ్మ, గార్లగుంట రమ, ముత్యాల నాగలక్ష్మి, ఒరుపల్లి మహాలక్ష్మి, వేణుగోపాల్‌రెడ్డి, గుడె పద్మశ్రీ, యల్లకూరి నాగరాజు, ఇస్మాయిల్, తోటకూర కృష్ణ, ఎంపీపీ సావిత్రి, రమ్య పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



అల్లూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

అల్లూరు (కొత్తపట్నం): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఇంటింట ప్రచారం ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుంబానికి చేరిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్నారు. ఒక్కో ఇంటిలో రూ.50 వేల నుంచి రూ.4లక్షలు దాకా పథకాల ద్వారా లబ్ధి పొందిన విషయం విరిస్తూ మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. వీరేపల్లి రామంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట చెప్పినదాని కంటే మిన్నగా హామీలు నెరవేర్చారని వివరించారు. ముఖ్యంగా పేదవారికి ఇళ్లు, వైద్యం, విద్య వంటి పథకాలు పెట్టి పేదరికాన్ని నిర్మించిన వ్యక్తి జగనమోహన్ రెడ్డి అని వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో దోచుకోవడమే తప్ప ఎవరికీ మేలు చేసింది లేదని మండిపడ్డారు. అల్లూరులో సాయినగర్ కాలనీలో సోమవారం ప్రచారం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ఉప సర్పంచ్ తాడిపర్తి సుబ్బారెడ్డి, వీరారెడ్డి, హరిబాబు, చిట్టిబాబు, వెంకారెడ్డి పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బ తప్పదు



డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

ఒంగోలు టౌన్: ఎండలు పెరిగిపోతున్న తరుణంలో బయట తిరిగితే వడదెబ్బ వస్తుందని చాలా మంది భావిస్తారని, కానీ తగిన జాగ్రతలు తీసుకోకపోతే ఇంట్లో కూర్చున్నా తగులుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతోందని, ఎలాంటి జాగ్రతలు తీసుకోకుండా బయటకు వెళితే శరీరం అదుపుతప్పుతుందని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బకు గురవుతారని వివరించారు. బయటి వాతావరణంలోనే కాకుండా ఇంట్లో వేడి, ఉష్ణోగ్రతలు ఎక్కువైనప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని, 104 డిగ్రీల ఫారెన్‌హీట్ పెరిగుతుందన్నారు. సాధారణం కంటే శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు వడదెబ్బ తగిలినట్లు అనుమానించాలని, వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వెళ్లాలని సూచించారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణులు, బాలింతలపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం సేవించేవాళ్లు, అతిగా ఔషధాలు తీసుకునేవాళ్లు, కూలీలు, ఎండలో తిరిగే ఉద్యోగులు, కార్మిలకు జాగ్రతగా ఉండాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఓఆర్ఎస్ అందుబాటులోఉంచుకోవాలని ఆదేశించారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ఒంగోలు రూరల్: ఉష్ణోగ్రత క్రమంగా పెరిగిపోతూ ఉండటంతో వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కరవది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి అన్నారు. కరవది పీహెచ్‌సీ సమావేశ మందిరంలో ఆమె మాట్లాడారు. వడదెబ్బ సోకిన పక్షంలో ప్రాణాపయ స్థితికి చేరుకుంటారని సకాలంలో వైద్యం అందించకపోతే మృత్యువాత పడతారన్నారు. వేసవిలో తప్పనిసరిగా ప్రయాణం కొనసాగించాల్సి వస్తే తలపై వస్త్రాన్ని లేదా టోపీలను ధరించాలని, గొడుగు వాడడం ఉత్తమ మార్గమన్నారు. మంచినీరు తరచూ సేవించాలని చెప్పారు. వడదెబ్బ సోకిన వ్యక్తిని పరుండబెట్టి బిగుతైన వస్త్రాలను తొలగించి స్వేచ్ఛగా గాలి వచ్చేందుకు చూడాలని తెలిపారు. శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగిపోతుందని దానిని తగ్గించేందుకు శరీరం మొత్తం తడిగుడ్డతో పలుమార్లు తుడవాలని నుదిటిపై తడిగుడ్డను వేసి ఉంచాలని చెప్పారు. అనంతరం గ్లూకోజ్ శరీరానికి తక్షణ నివారణ కోసం తాగించాలన్నారు. ఎండలో పని చేసే అందరూ కార్మికులు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల్లోపే తమ పనులు చేయాలని సాయంత్రం 3 గంటల నుంచి పనులు ప్రారంభించుకోవచ్చన్నారు. ఇటుకరాయి కార్ఖానాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచామని పనిచేసే ప్రదేశాల్లో తప్పనిసరిగా ఈఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, చల్లని మంచినీరు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

పశుపోషకులకు అవగాహన



పశుపోషకులకు అవగాహన కల్పిస్తున్న జేడీ బేబీరాణి

మద్దిపాడు: మండలంలోని బూరేపల్లి పునరావాస కాలనీలో వేసవిలో పశువుల యాజమాన్యం, రోడ్డు భద్రత అనే అంశాలపై పశుపోషకులకు మద్దిపాడు ఏడీ సుగణ్యరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశువైద్య శాఖ అధికారి డాక్టర్ బేబీరాణి పాల్గొని పశుపోషకులకు సూచనలు చేశారు. పశువులు రోడ్డు దాటే క్రమంలో వెలుతురు ఉన్నప్పుడే జాగ్రత్తగా చూసుకోవాలని ముందు, వెనుక వైపు మనుషులు ఉండి స్టాప్ బోర్డులు లేదా రేడియం స్టిక్కర్లను కర్రలకు అంటించి పట్టుకుని జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఒక్కరే పశువులను రోడ్డు దాటించడానికి ప్రయత్నించవద్దని తెలిపారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పశువులను వీలైనంత చల్లని ప్రదేశాల్లో ఉంచే విధంగా చూసుకోవాలని, రోజుకు రెండు మార్లు పశువులను చల్లని నీటితో కడగాలని కోరారు. ఉప సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ వేసవి కాలంలో వచ్చే వ్యాధులు వాటికి సంబంధించిన వ్యాక్సిన్‌ల వివరాలు రైతులకు తెలియజేశారు. ఏడీ సుగణ్య రావు మాట్లాడుతూ ఈవేసవిలో పశువులకు తగినంత నీరు మేత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశుపోషణ కొరత ఏమైనా ఉంటే సంబంధిత ఆర్‌బీకేల్లోని పశు వైద్య శాఖ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. డాక్టర్ సి. మాధవి, పశుపోషకులు పశువైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు ధ్వంసం



ధ్వంసమైన సిమెంటు బెంచీ

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు సిమెంటు బెంచీలు, దిమ్మెలను ధ్వంసం చేశారు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయగా ఆకతాయిలు ధ్వంసం చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

రూ.1.20 లక్షలు సీజ్

కురిచేడు: మండలంలోని వెంగాయపాలెం సమీపంలో అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో సోమవారం రాత్రి రూ.1.20 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్వో లోకేశ్వరరావు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పంచనామాతో కేసు నమోదు చేశామన్నారు. తదుపరి చర్యలకు డిస్ట్రిక్ట్ నోడల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఖజానాకు నగదు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.

కనుల పండువగా రథోత్సవం

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో వెలుగొండ మారుమోగింది. ఉభయదాతలుగా గార్లదిన్నె గ్రామస్తులు, దేవస్థాన కమిటీ వ్యవహరించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతి రెడ్డి, ధర్మకర్తలు పర్యవేక్షించారు. భక్తుల కోసం సాంస్కృతిక నాటకాలు ప్రదర్శించారు. పొదిలి సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్సై మాధవరావు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



వినత పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కొత్తపట్నం: కొత్తపట్నం రెడ్డిపాలెంలో ఉన్న సబ్ సెంటర్‌ను ఆక్రమించుకున్న ఆక్రమణలను తొలగించాలని డీఎంఎస్‌హెచ్‌వో రాజ్యలక్ష్మికి సోమవారం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సర్వే నెంబర్ 1429బిలో 10 సెంట్ల స్థలాన్ని 1969లో జిల్లా మెడికల్ ఆఫీసర్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశారని, మీకు సర్వ హక్కులున్నాయని వివరించారు. మీరు స్వాధీనం చేసుకుని సబ్‌సెంటర్ నిర్మాణం చేపట్టాన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో నూతన కట్టడాలు అర్ధరాత్రి సమయంలో నిర్మిస్తున్నారని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివరించారు. వచ్చిన అధికారులను భయపెడుతున్నారని వెంటనే నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని కోరారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, తంబి కాంతారావు, కోడూరి శ్రీనివాసులు, మోటుపల్లి బాబు, కోటయ్య, బేల్దారి నాగరాజు, భట్టు ప్రభాకర్, తంబి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం: బూచేపల్లి



నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: వైఎస్సార్ సీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తానని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని భీమవరం టీడీపీ నాయకుడు దాసరి హనుమంతరావు కాలనీకి చెందిన 15 మందితో కలిసి సోమవారం దర్శిలోని పార్టీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి నూతనంగా పార్టీలో చేరే వారికి వైఎస్సార్ సీపీ కండువాతో స్వాగతం పలికారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి మనందరం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకొని ఆయన రుణం తీర్చుకుందామన్నారు. పార్టీలో చేరిన వారిలో దాసరి హనుమంతురావు, దాసరి కోటయ్య, అంజలి, సోంబత్తిన ధనుంజయ్య ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచి అనుమలమూడి వెంకట్రావు, నాయకులు గోపాల్, నల్లమోతు రామకృష్ణ, మక్కెన రమేష్ పాల్గొన్నారు.

ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉంది



వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నల్లబండ బజారులో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, మాజీ ఏఎంసీ కోటా నరసింహులు, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, నాసరి సుభాషిణి, బాలిరెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, షేక్షావలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్ రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బందారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, హారోన్, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

మద్దిపాడు: మండలంలోని కొలచనకోటలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది. 325 మంది రోగులు వైద్యశిబిరాన్ని సందర్శించి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆనందమోహన్, డాక్టర్ జగదీష్, డాక్టర్ శిరీషలు రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించగా కంటి వైద్య అధికారి పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో అవసరమైన వారికి శస్త్ర చికిత్సకు సిఫారసు చేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అవసరమైన వారికి కంటి అద్దాలు ప్రభుత్వమే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమ రాష్ట్రం



పార్టీలో చేరిన వారితో తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఏపీ సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లె, బట్టువానిపల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అవ్వ, తాతలకు, దివ్యాంగులకు వలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని, ఇది ఓర్వలేని చంద్రబాబు తన మనుషుల ద్వారా వలంటీర్లను నిలిపివేయించి సచివాలయాల ఉద్యోగుల ద్వారా పింఛన్‌లు అందించే విధంగా ఈసీ నుంచి ఆర్డర్లు తెచ్చుకున్నారని మండిపడ్డారు. తొలుత యర్రగొండపాలెంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఇజ్రాయిల్ పేటకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొర్రపోలు సుందరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, నాయకులు గాలి శ్రీనివాసులురెడ్డి, రావూరి సుబ్బారావు, ఎస్.వెంకటరెడ్డి, గోరంట్ల కనకరావు పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

కురిచేడు: బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని పెనగమూరు వద్ద మంగళవారం జరిగింది. వివరాలు.. అలవలపాడు గ్రామానికి చెందిన గాడిపత్రి వెంకట నారాయణ, రావి వెంకటేశ్వర్లు, నక్కా శ్రీనులు బైకుపై వెళ్లి కురిచేడులో పనులు ముగించుకుని ఇంటికి బయల్దేరారు. పెనగమూరు వద్దకు వెళ్లే సరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కురిచేడు తరలించారు.

ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ సీపీకే ఉంది

● గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



కంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా ఓట్లు అభ్యర్థించే అర్హత ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కంభం పంచాయతీ పరిధిలో గచ్చుకాలువ వీధి, కోనేటి వీధి, సాదుమియా వీధి, చౌక్ సెంటర్, జుమ్మామసీదు సెంటర్, తెలుగు వీధి, శీలం వీధి, సంగా వీధి, రాత్రి కందులాపురం పంచాయతీ పరిధిలోని కందులాపురం కాలనీ, ఎల్‌బీఎస్ నగర్, ఎస్‌ఎల్‌వీ బీఈడీ కళాశాలలో ముఖ్య నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. కోనేటి వీధిలోని షాదీఖానాలో, రాత్రి కందులాపురం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో అందరికీ న్యాయం జరిగిందని, ఇంతమంచి ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలే ప్రచారకార్యకర్తలుగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లంచాలు, వివక్ష లేని సంక్షేమ పాలన ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్‌పీరా, రసూల్, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, సబ్బసాని సాంబశివారెడ్డి, నరాళ ఈశ్వరరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి జనార్దన్, గంగారపు కృష్ణ, శరభారెడ్డి, రఫీ, ఇస్మాయిల్, మున్నా, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, బాజిద్, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా ప్రసన్నాంజనేయ పూజలు



ఒంగోలు మెట్రో: పాల్గుణ మాసం పురస్కరించుకుని మంగళవారం ఒంగోలు నగరంలో ఆంజనేయ స్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మంగమూరు రోడ్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం, కొప్పోలు కార్యసిద్ధి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, మర్రి చెట్టు కాలనీ పొలిమేర అభయాంజనేయ స్వామి ఆలయం, లాయర్ పేట చిట్టి ఆంజనేయ స్వామి మందిరం, కేశవస్వామి పేటలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు జరిగాయి. అలాగే స్థానిక జిల్లా కోర్టు మాతా శిశు వైద్యశాల ఎదురు ఆంజనేయ స్వామి దేవస్థానం, సంతపేట వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఉదయం అర్చక స్వాములు సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి వివిధ రకాల పూలతో పుష్పాలంకరణ గావించారు. ఆంజనేయ స్వామికి వడమాల, తమలపాకులతో అష్టోత్తర శతనామ పూజ, సింధూరతో అష్టోత్తర శతనామాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామి వారి తీర్థప్రసాదాలను సేకరించి ఆశీస్సులు అందుకున్నారు.

ఉగాది కవి సమ్మేళనానికి ఆహ్వానం

ఒంగోలు మెట్రో: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం భారతీయ భాషా సంస్థ, ఈనెల ఐదో తేదీ శుక్రవారం ఉదయం పది గంటల నుంచి నెల్లూరు జిల్లా వెంకటాచలంలో నిర్వహించే క్రోధి నామ సంవత్సర జాతీయ ఉగాది కవి సమ్మేళనానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన పలువురు కవులకు ఆహ్వానం అందింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి ఉగాది కవిత గానం చేసే కవులు కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ రాజా కంకిపాటి, డాక్టర్ నూక తోటి రవి కుమార్, మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి, నెమ్మాని సీతారామమూర్తి, నెమ్మాని హరి ప్రియా దేవి, మైనంపాటి సాయికుమార్, సూరపరాజు రాము శర్మ, మంత్రి కృష్ణ మోహన్, ఇలపావులూరి పద్మనాభుడు, పిల్లి హజరత్తయ్య, గొట్టిముక్కల నాసరయ్య, డాక్టర్ సి. నారాయణ స్వామి, పారేళ్ల హనుమంత రావు తదితరులు ఆహ్వానం అందుకున్నారు.

వైభవంగా రాజగోపురాల ప్రతిష్ఠ ఉత్సవాలు

మార్కాపురంటౌన్: ప్రసిద్ధ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో నాలుగు ప్రాకార గోపురాల కలశ స్థాపన, నూతన ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణం, శ్రీ లక్ష్మీ నరసింహ హోమం, కళశాలకు ధ్వజస్తంభానికి ధాన్యాధివాసం తదితర పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు మాఢవీధుల్లో భక్తులు ప్రదక్షిణ చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

దిగువమెట్ట చెక్‌పోస్టు వద్ద విస్తృత తనిఖీలు

గిద్దలూరు రూరల్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని దిగువమెట్ట అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద మంగళవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి.సిద్ధార్థ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నుంచి నంద్యాలకు, నంద్యాల నుంచి గిద్దలూరుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న వాహన వివరాలను పూర్తిగా సేకరిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, అరిగెల వెంకటరామయ్య ఉన్నారు.

ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన



హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి



అన్నవరప్పాడులో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

● శచీదేవి, శ్రీకావ్య ఇంటింటి ప్రచారం

ఒంగోలు: ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, వారి కోడలు శ్రీకావ్య ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మంగళవారం స్థానిక 19వ డివిజన్‌లో బాలినేని శచీదేవి, 15వ డివిజన్‌లో శ్రీకావ్యలు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శచీదేవి ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలుకరిస్తూ వారికి అందిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏయే పథకాలు, ఎంత లబ్ధి చేకూరిందని ప్రశ్నించారు. రెండు అంశాల్లో మీకు ఏ ప్రభుత్వం మంచిద నిపించింది అంటూ సమాధానం రాబట్టారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రతి గడపలో సంతోషం నెలకొందన్నారు. 60 ఏళ్ల దాటిన అవ్వాతాతలు, మంచంలోని ఉండిపోయిన వృద్ధులు, మానసిక సమస్యలతో బాధపడేవారు, దివ్యాంగులు, శారీరక సమస్యలతో పెన్షన్ పొందే వారు ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షలమందికిపైగా పెన్షనర్లున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి కులం, మతం సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. కానీ నేడు తమ ఇంటింటి ప్రచారంలో ఓ విషయం గమనించామన్నారు. రేపు పెన్షన్ ఇస్తారంట, సచివాలయానికి ఎన్నింటికి వెళ్లాలో, తిరిగి ఇంటికి ఎప్పుడు చేరుకోవాలో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తుంటే మాకు బాధేస్తోందన్నారు. అందుకే మరో రెండు నెలలు ఓపికపడితే మంచిరోజులు వస్తాయని వారికి చెబుతూ ధైర్యంగా ఉండాలని చెబుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి తన అభిమానాన్ని చాటుకునేందుకు పంటితో నిండు బిందె ఎత్తి వారు పోశారు. 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర సురేష్ బాబు (చిన్నారి) మాట్లాడుతూ తమ డివిజన్‌లో ఇప్పటివరకు రూ. 11కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డివిజన్ అధ్యక్షుడు రాజేష్, ఇన్‌చార్జి నరాల రమణారెడ్డి, రవిచంద్రకుమార్, నరేష్, గణేష్, పవన్, అనీల్, కోటి, చలపతి, జిలాని బాషా, మీరా మొహమ్మదీన్, సుజాత, పద్మ, శశికళ, బాల, సరస్ తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో..

స్థానిక 15వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ ప్రచారం జోరుగా సాగింది. పెద్ద ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొంటున్నారు. అక్కా ఒక్కసారి మా బిడ్డను ఎత్తుకో అంటూ పిల్లలను చేతిలో పెడుతుంటే ఆమె ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. మరో వైపు పథకాల గురించి ప్రజలతో మాట్లాడుతూ అవ్వా ఎలా ఉన్నావు, పెన్షన్ వస్తుందా, తాతయ్య కనిపించరే అంటూ పలకరిస్తుంటే నూరేళ్లు చల్లగా ఉండమ్మా అంటూ దీవిస్తున్న వృద్ధులు కనిపించడం గమనార్హం. టీడీపీకి ఓటు వేయకుంటే మీకు పెన్షన్ రాకుండా చేస్తామంటూ ఇప్పటికే బెదిరింపులు వస్తున్నాయని, అయినా కృష్ణా..రామా అనుకుంటూ మూలన కూర్చొనే మాకు రాజకీయాలతో పనేంటమ్మా అన్నారు. ఆప్యాయంగా పిలిచి డబ్బులు చేతిలో పెట్టే వలంటీర్లపై వారికి అక్కసు ఎందుకు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ అధ్యక్షుడు ఆనం శ్రీనివాసరెడ్డి, చైతన్య, ఆత్మకూరు శేషమ్మ, గార్లగుంట రమ, ముత్యాల నాగలక్ష్మి, ఒరుపల్లి మహాలక్ష్మి, వేణుగోపాల్‌రెడ్డి, గుడె పద్మశ్రీ, యల్లకూరి నాగరాజు, ఇస్మాయిల్, తోటకూర కృష్ణ, ఎంపీపీ సావిత్రి, రమ్య పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



అల్లూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

అల్లూరు (కొత్తపట్నం): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఇంటింట ప్రచారం ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుంబానికి చేరిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్నారు. ఒక్కో ఇంటిలో రూ.50 వేల నుంచి రూ.4లక్షలు దాకా పథకాల ద్వారా లబ్ధి పొందిన విషయం వివరిస్తూ మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. వీరేపల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట చెప్పినదాని కంటే మిన్నగా హామీలు నెరవేర్చారని వివరించారు. ముఖ్యంగా పేదవారికి ఇళ్లు, వైద్యం, విద్య వంటి పథకాలు పెట్టి పేదరికాన్ని నిర్మించిన వ్యక్తి జగనమోహన్ రెడ్డి అని వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో దోచుకోవడమే తప్ప ఎవరికీ మేలు చేసింది లేదని మండిపడ్డారు. అల్లూరులో సాయిన గర్ కాలనీలో సోమవారం ప్రచారం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ఉప సర్పంచ్ తాడిపర్తి సుబ్బారెడ్డి, వీరారెడ్డి, హరిబాబు, చిట్టిబాబు, వెంకారెడ్డి పాల్గొన్నారు.

పశుపోషకులకు అవగాహన



పశుపోషకులకు అవగాహన కల్పిస్తున్న జేడీ బేబీరాణి

మద్దిపాడు: మండలంలోని బూరేపల్లి పునరావాస కాలనీలో వేసవిలో పశువుల యాజమాన్యం, రోడ్డు భద్రత అనే అంశాలపై పశుపోషకులకు మద్దిపాడు ఏడీ సుగణ్యరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశువైద్య శాఖ అధికారి డాక్టర్ బేబీరాణి పాల్గొని పశుపోషకులకు సూచనలు చేశారు. పశువులు రోడ్డు దాటే క్రమంలో వెలుతురు ఉన్నప్పుడే జాగ్రత్తగా చూసుకోవాలని ముందు, వెనుక వైపు మనుషులు ఉండి స్టాప్ బోర్డులు లేదా రేడియం స్టిక్కర్లను కర్రలకు అంటించి పట్టుకుని జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఒక్కరే పశువులను రోడ్డు దాటించడానికి ప్రయత్నించవద్దని తెలిపారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పశువులను వీలైనంత చల్లని ప్రదేశాల్లో ఉంచే విధంగా చూసుకోవాలని, రోజుకు రెండు మార్లు పశువులను చల్లని నీటితో కడగాలని కోరారు. ఉప సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ వేసవి కాలంలో వచ్చే వ్యాధులు వాటికి సంబంధించిన వ్యాక్సిన్‌ల వివరాలు రైతులకు తెలియజేశారు. ఏడీ సుగణ్య రావు మాట్లాడుతూ ఈవేసవిలో పశువులకు తగినంత నీరు మేత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశుపోషణ కొరత ఏమైనా ఉంటే సంబంధిత ఆర్‌బీకేల్లోని పశు వైద్య శాఖ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. డాక్టర్ సి. మాధవి, పశుపోషకులు పశువైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు ధ్వంసం



ధ్వంసమైన సిమెంటు బెంచీ

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు సిమెంటు బెంచీలు, దిమ్మెలను ధ్వంసం చేశారు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయగా ఆకతాయిలు ధ్వంసం చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బ తప్పదు



డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

ఒంగోలు టౌన్: ఎండలు పెరిగిపోతున్న తరుణంలో బయట తిరిగితే వడదెబ్బ వస్తుందని చాలా మంది భావిస్తారని, కానీ తగిన జాగ్రతలు తీసుకోకపోతే ఇంట్లో కూర్చున్నా తగులుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతోందని, ఎలాంటి జాగ్రతలు తీసుకోకుండా బయటకు వెళితే శరీరం అదుపుతప్పుతుందని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బకు గురవుతారని వివరించారు. బయటి వాతావరణంలోనే కాకుండా ఇంట్లో వేడి, ఉష్ణోగ్రతలు ఎక్కువైనప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని, 104 డిగ్రీల ఫారెన్‌హీట్ పెరుగుతుందన్నారు. సాధారణం కంటే శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు వడదెబ్బ తగిలినట్టు అనుమానించాలని, వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వెళ్లాలని సూచించారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణులు, బాలింతలపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం సేవించేవాళ్లు, అతిగా ఔషధాలు తీసుకునేవాళ్లు, కూలీలు, ఎండలో తిరిగే ఉద్యోగులు, కార్మిలకు జాగ్రతగా ఉండాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఓఆర్ఎస్ అందుబాటులోఉంచుకోవాలని ఆదేశించారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ఒంగోలు రూరల్: ఉష్ణోగ్రత క్రమంగా పెరిగిపోతూ ఉండటంతో వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కరవది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి అన్నారు. కరవది పీహెచ్‌సీ సమావేశ మందిరంలో ఆమె మాట్లాడారు. వడదెబ్బ సోకిన పక్షంలో ప్రాణాపయ స్థితికి చేరుకుంటారని సకాలంలో వైద్యం అందించకపోతే మృత్యువాత పడతారన్నారు. వేసవిలో తప్పనిసరిగా ప్రయాణం కొనసాగించాల్సి వస్తే తలపై వస్త్రాన్ని లేదా టోపీలను ధరించాలని, గొడుగు వాడడం ఉత్తమ మార్గమన్నారు. మంచినీరు తరచూ సేవించాలని చెప్పారు. వడదెబ్బ సోకిన వ్యక్తిని పరుండబెట్టి బిగుతైన వస్త్రాలను తొలగించి స్వేచ్ఛగా గాలి వచ్చేందుకు చూడాలని తెలిపారు. శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగిపోతుందని దానిని తగ్గించేందుకు శరీరం మొత్తం తడిగుడ్డతో పలుమార్లు తుడవాలని నుదిటిపై తడిగుడ్డను వేసి ఉంచాలని చెప్పారు. అనంతరం గ్లూకోజ్ శరీరానికి తక్షణ నివారణ కోసం తాగించాలన్నారు. ఎండలో పని చేసే అందరూ కార్మికులు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల్లోపే తమ పనులు చేయాలని సాయంత్రం 3 గంటల నుంచి పనులు ప్రారంభించుకోవచ్చన్నారు. ఇటుకరాయి కార్ఖానాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచామని పనిచేసే ప్రదేశాల్లో తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, చల్లని మంచినీరు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి



వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కొత్తపట్నం: కొత్తపట్నం రెడ్డిపాలెంలో ఉన్న సబ్ సెంటర్‌ను ఆక్రమించుకున్న ఆక్రమణలను తొలగించాలని డీఎంఎస్‌హెచ్‌వో రాజ్యలక్ష్మికి సోమవారం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సర్వే నెంబర్ 1429బిలో 10 సెంట్ల స్థలాన్ని 1969లో జిల్లా మెడికల్ ఆఫీసర్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశారని, మీకు సర్వ హక్కులున్నాయని వివరించారు. మీరు స్వాధీనం చేసుకుని సబ్‌సెంటర్ నిర్మాణం చేపట్టాన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో నూతన కట్టడాలు అర్ధరాత్రి సమయంలో నిర్మిస్తున్నారని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివరించారు. వచ్చిన అధికారులను భయపెడుతున్నారని వెంటనే నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని కోరారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, తంబి కాంతారావు, కోడూరి శ్రీనివాసులు, మోటుపల్లి బాబు, కోటయ్య, బేల్దారి నాగరాజు, భట్టు ప్రభాకర్, తంబి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 లక్షలు సీజ్

కురిచేడు: మండలంలోని వెంగాయపాలెం సమీపంలో అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో సోమవారం రాత్రి రూ.1.20 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్వో లోకేశ్వరరావు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పంచనామాతో కేసు నమోదు చేశామన్నారు. తదుపరి చర్యలకు డిస్ట్రిక్ట్ నోడల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఖజానాకు నగదు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు.

కనుల పండువగా రథోత్సవం

కొనకనమిట్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన రథోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో వెలుగొండ మారుమోగింది. ఉభయదాతలుగా గార్లదిన్నె గ్రామస్తులు, దేవస్థాన కమిటీ వ్యవహరించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతి రెడ్డి, ధర్మకర్తలు పర్యవేక్షించారు. భక్తుల కోసం సాంస్కృతిక నాటకాలు ప్రదర్శించారు. పొదిలి సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్సై మాధవరావు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉంది



వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: ప్రజల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఉందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నల్లబండ బజారులో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, మాజీ ఏఎంసీ కోటా నరసింహులు, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, నాసరి సుభాషిణి, బాలిరెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, షేక్షావలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్ రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, హారోన్, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం: బూచేపల్లి



నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: వైఎస్సార్ సీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తానని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని భీమవరం టీడీపీ నాయకుడు దాసరి హనుమంతరావు కాలనీకి చెందిన 15 మందితో కలిసి సోమవారం దర్శిలోని పార్టీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి నూతనంగా పార్టీలో చేరే వారికి వైఎస్సార్ సీపీ కండువాతో స్వాగతం పలికారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి మనందరం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకొని ఆయన రుణం తీర్చుకుందామన్నారు. పార్టీలో చేరిన వారిలో దాసరి హనుమంతురావు, దాసరి కోటయ్య, అంజలి, సోంబత్తిన ధనుంజయ్య ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచి అనుమలమూడి వెంకట్రావు, నాయకులు గోపాల్, నల్లమోతు రామకృష్ణ, మక్కెన రమేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

మద్దిపాడు: మండలంలోని కొలచనకోటలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించింది. 325 మంది రోగులు వైద్యశిబిరాన్ని సందర్శించి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆనందమోహన్, డాక్టర్ జగదీష్, డాక్టర్ శిరీషలు రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించగా కంటి వైద్య అధికారి పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో అవసరమైన వారికి శస్త్ర చికిత్సకు సిఫారసు చేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అవసరమైన వారికి కంటి అద్దాలు ప్రభుత్వమే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమ రాష్ట్రం



పార్టీలో చేరిన వారితో తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఏపీ సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లె, బట్టువానిపల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అవ్వ, తాతలకు, దివ్యాంగులకు వలంటీర్ల ద్వారా ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని, ఇది ఓర్వలేని చంద్రబాబు తన మనుషుల ద్వారా వలంటీర్లను నిలిపివేయించి సచివాలయాల ఉద్యోగుల ద్వారా పింఛన్‌లు అందించే విధంగా ఈసీ నుంచి ఆర్డర్లు తెచ్చుకున్నారని మండిపడ్డారు. తొలుత యర్రగొండపాలెంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఇజ్రాయిల్ పేటకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొర్రపోలు సుందరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, నాయకులు గాలి శ్రీనివాసులురెడ్డి, రావూరి సుబ్బారావు, ఎస్.వెంకటరెడ్డి, గోరంట్ల కనకరావు పాల్గొన్నారు.

ఓట్లు అడిగే అర్హత వైఎస్సార్ సీపీకే ఉంది

● గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



కంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా ఓట్లు అభ్యర్థించే అర్హత ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కంభం పంచాయతీ పరిధిలో గచ్చుకాలువ వీధి, కోనేటి వీధి, సాదుమియా వీధి, చౌక్ సెంటర్, జుమ్మామసీదు సెంటర్, తెలుగు వీధి, శీలం వీధి, సంగా వీధి, రాత్రి కందులాపురం పంచాయతీ పరిధిలోని కందులాపురం కాలనీ, ఎల్‌బీఎస్ నగర్, ఎస్ఎల్‌వీ బీఈడీ కళాశాలలో ముఖ్య నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. కోనేటి వీధిలోని షాదీఖానాలో, రాత్రి కందులాపురం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో అందరికీ న్యాయం జరిగిందని, ఇంతమంచి ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలే ప్రచారకార్యకర్తలుగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లంచాలు, వివక్ష లేని సంక్షేమ పాలన ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్‌పీరా, రసూల్, సొసైటీ చైర్మన్ ఫజుల్లా రహమాన్, సబ్బసాని సాంబశివారెడ్డి, నరాళ ఈశ్వరరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి జనార్దన్, గంగారపు కృష్ణ, శరభారెడ్డి, రఫీ, ఇస్మాయిల్, మున్నా, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, బాజిద్, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

కురిచేడు: బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని పెనగమూరు వద్ద మంగళవారం జరిగింది. వివరాలు.. అలవలపాడు గ్రామానికి చెందిన గాడిపత్రి వెంకట నారాయణ, రావి వెంకటేశ్వర్లు, నక్కా శ్రీనులు బైకుపై వెళ్లి కురిచేడులో పనులు ముగించుకుని ఇంటికి బయల్దేరారు. పెనగమూరు వద్దకు వెళ్లే సరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టింది. ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కురిచేడు తరలించారు.